

## దుర్గమ్మ వారి అలంకారానికి నూతన బంగారునగలు

**ఇంద్రకీలాద్రి, మార్చి 24, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ వారి అలంకార నిమిత్తం 16 గ్రాముల బంగారు సత్తు, బులాకీలను హైదరాబాద్‌కు చెందిన టి శ్రీకాంత్ దంపతులు సోమవారం ఆలయ డిప్యూటి ఇఓ ఎం రత్నరాజుకు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

## బిసిలకు 52శాతం రిజర్వేషన్లివ్వాలి

**విజయవాడ, మార్చి 24, ప్రభాతవార్త :** బిసిలకు అన్నింటా 52% రిజర్వేషన్లివ్వా ల్సిందేనని మాజీ డిజిపి, బిఎస్‌పి ఏపి సమన్వయకర్త డా పూర్ణచంద్రరావు డిమాండ్ చేశారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీహార్‌లో జరిగిన జనగణనలో 65% బిసిలుండడంతో వారికి 65%రిజర్వేషన్లిస్తున్నట్లు బీహార్ సిఎం నితీష్‌కుమార్ ప్రకటించారని, కానీ అదేసమయంలో ఏపిలో జరిగిన బిసి కులగణన లో మాత్రం గత జగన్ ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వాలు బిసిల జనగణన వివరాలు చెప్పకుండా దాటవేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వద్ద వున్న లెక్కల ప్రకారం 51.69% బిసిలున్నారన్నారు. టిడిపి అంటే బిసిల పార్టీ అని చెప్పే చంద్రబాబు నాయుడు తమ ప్రభుత్వం వద్ద వున్న అసలైన జనగణన లో బిసిల లెక్కలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. బిసిలకు విద్య, ఉద్యోగం, స్థానిక సంస్థల్లో పదవులు అన్నింటా 52శాతం రిజర్వేషన్లివ్వాలని డిమాండ్ చేవారు. మా కులాల జనాభాకు తగినంత రిజర్వేషన్లివ్వకుంటే మిమ్ములను మేమెందుకు ఎన్నుకోవాలని సూటిగా ప్రశ్నించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ బి పరంజ్యోతి, పార్టీ రాష్ట్ర అద్యక్షులు బి గౌతమ్ కుమార్ పాల్గొన్నారు.

## మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా డాక్టర్ సూర్యదేవర కేశవరావుబాబు



విజయవాడ, మార్చి 24, ప్రభాత వార్త ప్రతినిధి: వైద్య రంగంలో విశేష సేవలందించిన డాక్టర్ సూర్యదేవర కేశవరావు బాబు ప్రతిష్టాత్మకమైన పదవికి ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా ఆయనను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్ర విశ్వ విద్యాలయం నుంచి ఎంబీబీఎస్ పూర్తి చేసిన డాక్టర్ కేశవరావుబాబు.. మధుమేహ చికిత్సా నిపుణులుగా విశిష్ట ఖ్యాతి గడించారు. మధుమేహం, రక్తపోటుకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలుగు భాషలో పలు రచనలు చేసి, వైద్య పరిశోధనల్లోనూ తనదైన ముద్ర వేసుకున్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ఓడీఏ ప్రాజెక్టు వైద్యాధికారిగా, వీఎంసీ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసరుగా, వీఎంసీ స్కూల్ హెల్త్ ప్రాజెక్ట్ హెల్త్ ఆఫీసరుగా సేవలందించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విజయవాడ అధ్యక్షుడిగా సమర్థవంతంగా సేవలందించిన డాక్టర్ కేశవరావుబాబు.. ప్రస్తుతం ఐఎంఏ స్టేట్ వర్కింగ్ కౌన్సిల్ మెంబరుగా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా, హాస్పిటల్ బోర్డ్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నిర్వహించిన పలు కార్యక్రమాలకు పరిశీలకుడిగా వ్యవహరించారు.

## రాజమహేంద్రవరంలో జంట హత్యలు

## ప్రియుడే కాల యముడు - ప్రియురాలితో పాటు ఆమె తల్లి హత్య

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 24( ప్రభాతవార్త):** ప్రియుడే కాలయయుడు గా మారి ప్రియురాలితోపాటు ఆమె తల్లిని హత్య చేసి పరారైన సంఘటన రాజమహేంద్రవరం రూరల్ హుకుంపేట లో చోటుచేసుకుంది. బొమ్మూరు సీఐ కాశీ విశ్వనాథం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఏలూరు ఏఎస్ఆర్ స్టేడియం కూడలి వెనక మసీదు వీధికి చెందిన అబ్దుల్ మజీదుకు ఇద్దరు భార్యలు. మజీద్, రెండో భార్య ఎండీ సాల్మ(38) దంపతులకు సామ్య అలియాస్ సన(16) కుమార్తెకలదు. మజీద్ మొదటి భార్యకు ముగ్గురు కుమారులున్నారు. వారు రాజమహేంద్రవరంలో స్థిరపడ్డారు. మూడేళ్ల కిందట మజీద్ అనారోగ్యంతో మృతి చెందారు. నాటి నుంచి రెండవ భార్య కుమార్తె సన పలు ఈవెంట్స్ లో వ్యాఖ్యాతగా చేస్తూ తల్లితో జీవిస్తోంది శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలం కొత్తవీధికి చెందిన పిల్లా శివకుమార్ ప్రస్తుతం హైదరాబాద్ లో ఉంటూ సినిమాల్లో లైట్ బాయ్గా చేస్తుంటాడు.

# జగ్గయ్యపేట మున్సిపాలిటీ నుండి చరిత్రాత్మక బడ్జెట్

### - అభినందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ - మద్దతు పలికిన జనసేన
### - అభివృద్ధి లేదంటూ నిరసన వ్యక్తంచేసిన వైఎస్సార్సీ

**జగ్గయ్యపేట, మార్చి 24, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపాల్టీ చారిత్రాత్మక బడ్జెట్ (2025-26)ను ప్రవేశపెట్టిందని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, ఎంఎల్‌ఏ, మున్సిపల్ ఎక్స-అఫీసియో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అభినందించారు. సోమవారం కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగిన 2025-26 బడ్జెట్ సాధారణ సమావేశానికి చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షత వహించారు. జగ్గయ్యపేట చరిత్రలో ఏనాడూ లేని విధంగా అభివృద్ధికి పెద్దపీట వేస్తూ దాదాపు రూ.30 కోట్ల వార్షిక బడ్జెట్‌ను సభలో ఆమోదించారు. అయితే కూటమిలోని జనసేన పార్టీ కౌన్సిలర్లు బడ్జెట్‌కు మద్దతు పలుకగా ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ముగ్గురు వట్టెం మనోహర్, వైస్‌చైర్‌పర్సన్ హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, కో-ఆప్షన్ సభ్యురాలు బషీరున్నీస మున్సిపాల్టీలో అవినీతి జరుగుతుందని, దాదాపు రూ.20 కోట్ల అక్రమ లేఅవుట్ల వలన మున్సిపాల్టీ నష్టపోతోందని, ఇందులో కమిషనర్, చైర్మన్, టౌన్‌ప్లానింగ్ అధికారుల వాటా ఎంత అంటూ పోడియం ముందు బైఠాయించి నిరసన వ్యక్తంచేశారు. సభ్యులు కుర్చీల్లో కూర్చోవాలని ఎన్నిసార్లు చైర్మన్ సూచించినా వినకపోవటంతో చైర్మన్ రాఘవేంద్ర, వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్, పట్టణపార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. కొద్దిసేపటి అనంతరం సస్పెన్షన్‌ను రద్దు చేస్తున్నట్లు ఎంఎల్‌ఏ రాజగోపాల్ ప్రకటించారు. పలు గ్రాంట్ల ద్వారా రూ.9.85 కోట్లతో పలు అభివృద్ధి పనులకు సభలో ఆమోదం తెలిపారు. ఎంఎల్‌ఏ కృషితో డిఎంఎఫ్‌టి గ్రాంటు ద్వారా దాదాపు రూ.7కోట్లకు పైగా, 15 ఆర్థిక సంఘం నిధులతో రూ.1.50 కోట్లతో పలు వార్డుల్లో మౌళిక సదుపాయాలు కల్పించే అంశాలను ఆమోదించారు. ఇంత వరకు ఎన్నడూ రూ.9.50 కోట్లకు పైగా నిధులు అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలను కౌన్సిల్‌లో పొందుపర్చలేదని ఇది చారిత్రాత్మక బడ్జెట్ అని చైర్మన్ రాఘవేంద్ర అన్నారు. అక్రమ లే-అవుట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, స్పష్టమైన హామీ ఇవ్వాలని కౌన్సిలర్ మనోహర్ చైర్మన్‌తో వాగ్వాదానికి దిగటంతో సభలో కొద్దిసేపు గంద్రగోళ పరిస్థితి నెలకుంది. జనసేన నేత, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారగణం తీరు బాగుగా లేదని, ఇంగిత జ్ఞానం కూడా లేదని, పలు అంశాలపై ఆరోపణలు చేస్తూ మండిపడ్డారు. సమావేశంలో జనసేన యువనేత సామినేని వెంకట కృష్ణప్రసాద్‌తోపాటు, అధికార టిడిపి కౌన్సిలర్లు, ఎస్ఐ రాజు పలు విభాగాల సిబ్బంది కూడా పాల్గొన్నారు.



మున్సిపల్ బడ్జెట్‌ను చైర్మన్ రాఘవేంద్ర, ఎంఎల్ఏ రాజగోపాల్‌లకు ప్రత్యేక బ్యాగ్ ద్వారా అందజేస్తున్న కమిషనర్ రామ్మోహన్.

# నష్ట పోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

### వచ్చేది మన ప్రభుత్వమే - వచ్చిన నెలకే రైతుల కళ్లలో ఆనందం కలిగిస్తా

**పులివెందుల,మార్చి24,ప్రభాతవార్త:** నియోజక వర్గంలోని లింగాల మండలంలోను మరియు సరిహద్దు శివారులోనీ అనంత జిల్లా గ్రామాలలో శనివారం రాత్రి కురిసిన అకాల వడగండ్ల వర్షానికి కనీ వినీ ఎరుగని రీతిలో అపార నష్టం వాటిల్లింద ని మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి అన్నారు.సోమవారం లవైఎస్సార్ జిల్లాలలోని లింగాల మండలం లోని పార్న పల్లి ,తాతిరెడ్డిపల్లి గ్రామంలో అకాల వర్షం కారణంగా పడిపోయిన అరటి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నష్టపోయిన రైతులతో ఆయన మాట్లాడారు. పంట నష్టం కారణంగా వారి ఆవేదనను అర్థం చేసుకు న్నారు. రైతులను ఆదుకుంటా మని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఆదుకోకపోతే రైతుల కోసం పోరాటం చేస్తామన్నారు.అనంతరం మీడియా సమావేశంలో వైకాపా అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులపై కపట ప్రేమ చూపుతోంద న్నారు.రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఇలాంటి సమయంలో ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు భీమా, ఇన్ పుట్ సబ్సిడీ అందజే యాలన్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం మానవత్వంతో వ్యవహరించాలన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉచిత పంటల బీమాను ఎత్తి వేశారు అని చంద్రబాబు ప్రభుత్వంలో రైతులకు సున్నా వడ్డీ రుణాలు కూడా అందడం లేదనీ రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, భీమా ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. వర్షాలు, గాలులతో పంట నష్టం తీవ్రంగా ఏర్పడిందనీ అరటి టన్ను నెల కిందట రూ.26 వేలు ధర పలికితే ఇప్పుడు ఎవరూ అడిగేవారు కానీ కొనే వారు లేరు అని ప్రభుత్వం కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. వైఎస్సార్సీపీ హయాంలో ఉచిత పంటల బీమా రైతులకు హక్కుగా ఉండేది అని , మన వైఎస్సార్సీపీ పాలనలో ప్రతీ రైతుకు న్యాయం చేశామన్నా రు. అరటి సాగులో రాష్ట్రంలోనే పులివెందుల నంబర్ వన్ స్థానంలో ఉందినీ మా ప్రభుత్వంలో రూ.25 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్లు ఏర్పాటు చేశామని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్లు కూడా వాడుకోలేక పోతున్నారు.ప్రభుత్వం స్పందించి యూజర్ ఏజెన్సీకి అప్పగించి ఉంటే నష్టం జరిగేది కాదన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది మన ప్రభుత్వమే అని మళ్లీ ప్రతీ రైతు కళ్లలో ఆనందం కనిపించేలా చేస్తామన్నారు.



నేల కొరిగిన అరటిని మాజీ సిఎంకి చూపిస్తున్న రైతులు

# ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను సత్కరించిన ఎపిఎన్జీజివో నేతలు



**విజయవాడ, మార్చి24,ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్‌ను మన రాష్ట్ర ఏపీఎన్జీజివో అధ్యక్షులు కా. కె. వి. శివారెడ్డి.ప్రధాన కార్యదర్శి కా. ఎ. విద్యాసాగర్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియ జేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జి.పి.ఎఫ్., ఏ.పి.జి.ఎల్.ఐ లకు సంబంధించిన రు.6200 కోట్ల బకాయిలు చెల్లించినందులకు ధన్యవాదములు తెలియజేశారు. ప్రభుత్వంలో భాగస్వాములయిన ఉద్యోగుల బాగోగులు చూసుకోవడం ప్రభుత్వ బాధ్యత, అందుకనే ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిధులు విడుదల చేశారని మంత్రి తెలియజేశారు. పబ్లిక్ సెక్టార్ ఉద్యోగులు, గురుకుల ఉద్యోగులకు పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచే విషయం, మిగిలిన కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, పి.ఆర్.సి కమీషన్ చైర్మన్ ని నియామకం వంటి విషయాలను ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకొని వచ్చి చర్చించారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీజివో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె. జగదీశ్వర రావు, కోశాధికారి రంగారావు, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ అధ్యక్షులు ఎన్. చంద్రశేఖర్, విజయవాడ నగర శాఖ అధ్యక్షులు సి హెచ్. సి. వి. ఆర్. ప్రసాద్, కాపిటల్ సిటీ అమరావతి కార్యనిర్వాహక కార్యదర్శి ఎన్. భారతీ ప్రసాద్, రాష్ట్ర మహిళా విభాగం నాయకురాలు పి.సురేఖ పాల్గొన్నారు.





విద్యార్థులకు స్కాలర్‌షిప్పులను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి అందిస్తున్న మంత్రి పార్థసారధి

## మలబార్ సామాజిక బాధ్యత అభినందనీయం : మంత్రి కొలుసు పార్థసారధి

**విజయవాడ, మార్చి 24, ప్రభాతవార్త :** సామాజిక బాధ్యతతో మలబార్ అందిస్తున్న సేవలు అభినందనీయమని సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. సోమవారం విజయవాడలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నేతృత్వంలో విద్యార్థినిలకు ఇచ్చే స్కాలర్‌షిప్పులను మంత్రి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 60 వేల మందికి దేశవ్యాప్తంగా భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

# బలభద్రపురంలో 31వైద్య బృందాలతో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

### - ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

**సచివాలయం,మార్చి 24,ప్రభాతవార్త :** తూర్పుగోదావరి జిల్లా బలభద్రపురం గ్రామంలో 31వైద్య బృందాలతో సార్వత్రిక క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో అనపర్తి శాసన సభ్యులను బలభద్రపురంలో క్యాన్సర్ కేసులు అధికంగా నమోదు అవడంతో పాటు మరణాలు కడా సంభవిస్తున్నట్లు సభ దృష్టికి తెచ్చారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సచివాలయంలోఆయన మీడియాతో మాట్లాడుతూ ఆరోగ్యశాఖ ఇప్పటికే నవంబర్ 2024నుండి నోటి రొమ్ము,గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణ చేసే సార్వత్రిక క్యాన్సర్ స్క్రీనింగ్‌ను నిర్వహిస్తుందని ఇప్పటికే 47శాతం జనాభాను కవర్ చేయడం జరిగిందన్నారు.బలభద్రపురంలో 3500గృహాలుండగా 10.800మంది జనాభా ఉండగా వైద్యబృందాలు 2025మార్చి 22,23 తేదీల్లో 8830మంది వ్యక్తులను కవర్ చేస్తూ 2803గృహాలను సర్వే చేయడం జరిగిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రదాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ క్యాన్సర్ అనేది నేడుప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యాధిని క్యాన్సర్వా ్యదిని ప్రాథమిక దశలోనేగుర్తించ గలిగితే మెరుగైన ఫలితాలు వస్తాయని సకాలంలో తగిన నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. క్యాన్సర్అనుమానిత కేసులుగా గుర్తించినవారికి మెరుగైన చికిత్సలకై విశాఖపట్నం హోమీబాబా క్యాన్సర్‌కేంద్రం ద్వారా గాని లేదా ఎన్టీఆర్ వైద్యసేవలో ఎంపానల్డ్ ఆసుపత్రుల్లో చికిత్స పొందాలని వారికే ఆప్షన్ ఇవ్వడం జరిగిందన్నారు,అంతేగాక క్యాన్సర్‌కు సంబంధించి ఎన్టీఆర్ వైద్యసేవలో 256ప్రొసీజర్లను పొందుపర్చడం జరిగిందన్నారు.

## ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం

### - ముద్దాయిపై పిడి యాక్ట్ అమలు

**ఎర్రచందనం తిరుపతి కార్పొరేషన్, మార్చి 24, ప్రభాతవార్త** ఎర్రచందనం అక్రమ రవాణాకు పలు కేసుల్లో ముద్దాయిగా ఉన్న తమిళనాడుకు చెందిన శివమణి గోవిందన్ ఎలియాస్ శివమణిపై పీడీయాక్ట్‌ను టాస్క్ ఫోర్సు అధికారులు అమలు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ అమలులో భాగంగా టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధించడమే కాకుండా నమోదైన కేసులను నిరూపించే విధంగా దర్యాప్తు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఎర్రచందనం అక్రమ రవాణాకు చెందిన కేసుల్లో ముద్దాయిగా ఉన్న శివమణి గోవిందన్ (35)ను అరెస్టు చేశారు. ఇతను తమిళనాడు తిరువన్నామలై జిల్లా జమునామత్తూరు తాలూకా, అత్తిపట్టు పోస్టు లోని నల్లపట్టు గ్రామానికి చెందిన వ్యక్తి. ఇతనిపై పీడీ యాక్ట్ కు టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు సిఫారసు చేశారు. ఈ మేరకు తిరుపతి జిల్లా కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ గారు పీడీ యాక్ట్ అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యక్తి విలువైన ఎర్రచందనాన్ని కొల్లగొడుతూ అటవీ వన్య మృగాల చట్టాలను ఉల్లంఘించి నేరములు చేస్తూ ప్రజా జీవనానికి ఆటంకం కలిగిస్తున్నది.

# తిరుమల సమాచారం

## ఏప్రిల్ 6నుండి ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్సవాలు



**తిరుమల,మార్చి 24ప్రభాత వార్తప్రతి నిధి:** టిటిడి ఆధ్వర్యంలోని కడప జిల్లా ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్స వాలు ఏప్రిల్ 6వతేదీ నుండి 14వతేదీ వరకు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్స వాలకు సంబంధించి బుక్‌లెట్స్ ను సోమవారం సాయంత్రం తిరుమల అన్నమయ్య భవనంలో పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మంతో కలసి బోర్డు సభ్యులు ఆవిష్కరించారు. ఈ బ్రహ్మోత్సవాలకు ఏప్రిల్ 5వతేదీ అంకురార్పణ జరుగుతుంది. ఏప్రిల్ 9న హనుమంతవాహనం, 10న గరుడవాహనం, 11న సాయంత్రం 6.30గంటల నుండి 8.30గంటల వరకు సీతారాముల కళ్యాణం వేడుకగా జరగనుందన్నారు. టిటిడి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులందుకోవాలన్నారు.

## టిటిడికి దాతలు విరాళాలు రూ.16.67లక్షలు



**తిరుమల,మార్చి 24ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిపై భక్తి విశ్వాసాలతో ఓ దాత పెద్ద మొత్తంలో విరాళాలందజేశారు. విజయవాడకు చెందిన ఎన్. శివరామ్‌ప్రసాద్ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు 10,01,116రూపాయలు విరాళంగా అందజేశారు. కాకినాడకు చెందిన ఎలైట్‌ఇన్‌స్ట్రూమెంట్స్ మేనేజింగ్ పార్టనర్ సూర్య నారాయణరెడ్డి 6.66లక్షలు రూపాయలు విరాళాలను సోమవారం ఉదయం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు డిడిల విరాళాలు అందజేశారు. దాతలను బోర్డుసభ్యురాలు పనబాకలక్ష్మితో కలసి ఛైర్మన్ అభినందించారు.

## 'కాంతా' చిత్రం తెలుగు, హిందీభాషల్లో - అందరూ బాగుండాలన్న సినీనటుడుసుమన్



**తిరుమల,మార్చి 24ప్రభాతవార్తప్రతినిధి:** తాను నటిస్తున్న కాంతా చిత్రం తెలుగు, హిందీభాషల్లో త్వరలోనే విడుదల కానుందని, ఇప్పుడు చిత్రాలు నిర్మాణదశలో ఉన్నాయని సినీనటుడు సుమన్ తెలిపారు. తాను నటిస్తున్న చిత్రాలు మలయాళం, ఒరియా,కన్నడ భాషల్లోనూ రానున్నా యన్నారు. రాష్ట్రం బాగుండాలని, ప్రజలందరూ సంతో షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. అందరికీ మంచి జరగాల న్నారు.

## వెంకన్న సేవలో వేదవర్ధనతీర్థస్వామి



**తిరుమల,మార్చి 24ప్రభాతవార్తప్రతినిధి:** ఉడిపి శిరూర్‌మఠం పీఠాధిపతి వేదవర్ధనతీర్థస్వామి సోమవారం ఉదయం తిరుమలకు విచ్చేశారు. శిష్యులతో కలసి వచ్చిన స్వామికి ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి,అర్చకులు సాంప్రదాయంగా స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. వేదవర్ధనస్వామికి పెద్దమర్యాద చేశారు.

## జ్ఞానామృతం - తాత్విక రహస్య ప్రకాశం గ్రంథం ఆవిష్కరించిన కంచి స్వామి

**శ్రీకాళహస్తి,మార్చి 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తికి చెందిన కవి,రచయుత పలు గ్రంథాలలో శ్రీకాళహస్తీశ్వరుని మహాత్మ్యలను తెలియజేసిన ప్రసూనా దోరస్వామి రచించిన 'జ్ఞానామృతం-తాత్విక రహస్య ప్రకాశం' అనే గ్రంథాన్ని సోమవారం కంచికామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర స్వామి ఆవిష్కరించారు. కంచికామకోటి పీఠాధిపతి తన విజయ యాత్రలో భాగంగా పుణ్యక్షేత్రమైన దక్షిణకైలాసం శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో ఆరు రోజుల పాటు పూజలు జరుపుటకు వచ్చారు. కైలాసగిరుల్లోని గంగా సదన్‌లో తమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. స్థానికులకు దిశ దెశ నిర్దేశం చేస్తూ ధార్మిక ప్రవచ నాలతో తన విజయయాత్రను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తికి చెందిన ప్రసూనాదొరస్వామి రచించిన గ్రంధాన్ని ఆవిష్కరణ కార్యక్రమాలను ఏర్పాటు చేసారు శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి సంబంధించిన నిగూఢ అంశాలతో పాటు వేద వేందాల్లో గల పరాశక్తి అమ్మవారి విశిష్టితను,శ్రీలలితా సహస్రనామాల సమన్వయంతో ,సౌందర్యలహరి,,కనక ధారా స్తోత్రాల లాంటి గ్రంథంగా తీర్చి దిద్దారు.ఈ గ్రంధాన్ని ఆవిష్కరించిన విజయేంద్ర సరస్వతి మాట్లాడుతూ గ్రంధాలు సనాతన ధర్మాన్ని చాటాలన్నారు. ఈ గ్రంథంలోమన సనాతన ధర్మం యొక్క మూలాలను అధ్యయనం చేస్తున్నపుడు ముఖ్యమైన అంశం వేదాలు,వేదాంగాల గురించి చక్కని వివరణ పొందుపరచటం కవిలోని ఆధ్యాత్మిక చింతనకు నిదర్శనం అన్నారు.ఈ విభాగంలో మహర్షి వేదవ్యాసుడు భావించిన వేదాల నిర్మాణం వర్గీకరణతో చర్చించబడిందన్నారు.



గ్రందాన్ని ఆవిష్కరించిన కంచిస్వామి శంకర విజయేంద్రసరస్వతి

## మరో సైబర్ నేరంను ఛేధించిన సైబర్ పోలీసులు

### - బాధితుడికి రూ.1.35 లక్షలు రికవరీ చేసి ఇచ్చిన వైనం

**చిత్తూరు, మార్చి 24 ప్రభాతవార్త:** చిత్తూరు సైబర్ పోలీసులు మరో సైబర్ నేరంను చేధించి బాధితుడు పోగొట్టుకున్న 1,35,900 రూపాయలను రికవరీ చేసి ఇచ్చారు. బాధితుడి ప్రమేయం లేకుండా తన క్రెడిట్ కార్డు నుండి రెండు విడతలుగా 1,35,900 రూపాయలు అమెజాన్ పేకి సైబర్ నేరగాళ్ళు కాజేయడంతో సత్వరం గుర్తించి బాధితుడు పోలీసులను ఆశ్రయించడంతో అతను పోగొట్టుకున్న మొత్తం రికవరీ అయ్యింది. చిత్తూరు సబ్ డివిజన్ పరిధిలో యాదమరి మండలానికి చెందిన ఒక వ్యక్తికి ఈ నెల 20వ తేదీ రాత్రి 10.40 గంటలకు అతని ఫోన్‌కు వరుసగా రెండు సార్లు ఓటిపి మెసేజ్‌ల వచ్చాయి. మొదటి సారి 1,12,900 రూపాయలు ఆమెజాన్ పే ద్వారా డెబిట్ అయినట్లు, ఆ తరువాత మరొక సారి 23 వేల రూపాయలు డెబిట్ అయినట్లు మెసేజ్‌లు వచ్చాయి. తన ఫోన్‌కు వచ్చిన మెసేజ్‌లను గుర్తించిన ఆ వ్యక్తి ఏం జరుగుతుందో అర్థం కాక రాత్రి 10.50 గంటలకు యాదమరి ఎస్ఐ ఈశ్వర్ యాదవ్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాడు. ఎస్ఐ ఈశ్వర్‌యాదవ్ సూచన మేరకు బాధితుడు నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసి 21వ తేదీ ఉదయం చిత్తూరు సైబర్ క్రైమ్ పోలీసు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశాడు.

# క్షయ రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యత : రిఫరల్ చైర్మన్ స్లెస్సర్ బాబు

**శంఖవరం , మార్చి 24, ( ప్రభాతవార్త ) :**

క్షయ రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యతని రూరల్ ఇండియా సెల్ఫ్ డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ ఎన్ స్లెస్సర్ బాబు పేర్కొన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శంఖవరం మండలంలోని సీతయ్యమ్మపేట పంచాయితీలో గల రూరల్ ఇండియా సెల్ఫ్ డెవలప్మెంట్ ట్రస్ట్ లో క్షయ వ్యాధిపై విద్యార్థులతో ర్యాలీ, అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ ఎస్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ వాతావరణంలో పెరిగిపోతున్న దుమ్ము, ధూళి, కాలుష్యం వల్ల సంభవించే క్షయ వ్యాధిని నిర్మూలించాలని ఆయన పేర్కొన్నారు. సూక్ష్మ క్రిమి వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుందని, రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం జ్వరం, ఆకలి మందలించడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే స్థానికంగా ఉండే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. రిఫరల్ చైర్మన్ స్లెస్సర్ బాబు మాట్లాడుతూ క్షయ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ, నివారణకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని కోరారు. ముందుగా



వ్యాధిని గుర్తించి, మందులు వాడితే వ్యాధిని అరికట్టవచ్చని ఆయన తెలిపారు. క్షయ రహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని కోరారు అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. వ్యాధిపై గ్రామంలో విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ రఘు, మేనేజర్ ప్రసాద్, కో ఆర్డినేటర్ ప్రవీణ్, ఆర్ఆర్ హాస్పిటల్, తాతారావు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పారా సంస్థ ఆధ్వర్యంలో వరద సహాయక కిట్ల పంపిణీ



**రావులపాలెం , మార్చి 24, ( ప్రభాతవార్త ) :**

రావులపాలెంలోని పీపుల్స్ యాక్షన్ ఫర్ రూరల్ ఎవేకింగ్ (పారా) సంస్థ ఆధ్వర్యంలో సమకూర్చిన వరద సహాయక కిట్లను వరద ప్రభావిత ప్రాంతాల సచివాలయాలకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. సోమవారం పారా సంస్థ వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీటిని సచివాలయాల సిబ్బందికి అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఈ కిట్లను వినియోగించుకునేలా ఏర్పాటు చేసిన పారా సంస్థను ఎమ్మెల్యే అభినందించారు.

వరద ముంపు సమయంలో అత్యవసర పరిస్థితుల్లో ఈ కిట్ల ద్వారా సహాయక చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు, ధరణాల రామకృష్ణ, మైగపుల గురవయ్య తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికవర్ హాస్పిటల్స్‌లో క్షయ వ్యాధిపై అవగాహన

**కాకినాడ రూరల్ , మార్చి 24, ( ప్రభాతవార్త ) :**

ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని మెడి కవర్ హాస్పిటల్లో ఊపిరితిత్తుల విభాగానికి చెందిన వైద్యులు భీమ శంకర్ క్షయ వ్యాధిపై అవగాహన , వ్యాధి నివారణ గురించి వివరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బాక్టీరియం వల్ల కలిగే క్షయవ్యాధి (టి బి) పురాతన కాలం నుండి ప్రజలను ప్రపంచాన్ని పీడిస్తున్న వ్యాధి అన్నారు . క్షయ అనేది బాక్టీరియల్ ఇన్ఫెక్షన్, ఇది సాధారణంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేయడమే కాకుండా మూత్రపిండాలు, మెదడు , వెన్నెముక వంటి ఇతర అవయవాలను కూడా ప్రభావితం చేస్తుందన్నారు. క్షయ వ్యాధి దగ్గు, తుమ్ములు , ఉమ్మివేయడం వంటివి చేసినపుడు గాలి ద్వారా వ్యాపిస్తుందని వివరించారు. రెండు వారాల కంటే ఎక్కువ లేదా అంతకంటే ఎక్కువ కాలం దగ్గు ఉండటం,రక్తం లేదా శ్లేష్మంతో సంబంధం ఉన్న దగ్గు,ఛాతీ నొప్పి, లేదా శ్వాస తీసుకునేటప్పుడు లేదా దగ్గుతున్నప్పుడు నొప్పి,ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం,అలసట (సాధారణ బలహీనత),జ్వరం (సాధారణంగా 60-85% మంది రోగులలో),రాత్రిపూట చెమటలు పట్టడం (నిద్రలో అధికంగా చెమట పట్టడం),చలి (తీవ్రంగా వణుకు) వంటివి క్షయవ్యాధి లక్షణాలుగా పరిగణించాలని సూచించారు. టిబి వ్యాధి సంక్రమణను నివారించడానికి దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు తరచుగా చేతులు



కడుక్కోవడం, నోటిని రక్షించుకోవడం. సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం , సరైన నిద్రతో ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపరుచుకుని క్షయవ్యాధి సంక్రమణ అవకాశాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు.

# రెండేళ్ల కాలంలో రహదారుల నిర్మాణాలు పూర్తి : ఎమ్మెల్యే గిడ్డి

**అంబాజీపేట , మార్చి 24, ( ప్రభాతవార్త ) :**

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలల కాలంలో రూ.11.26 కోట్లతో రహదారులు నిర్మాణం చేపట్టామని, మరో రూ. 8 కోట్లతో రెండేళ్ల పూర్తయ్యే నాటికి నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలలో సైతం రహదారుల నిర్మాణాలను పూర్తి చేస్తామని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తెలిపారు.అంబాజీపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే జి ఎస్ ఎన్ మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి హాజరయ్యే సంబందిత శాఖల అధికారులు పూర్తి సమాచారంతో రావాలని సూచించారు. ప్రజాప్రతినిధులు,సర్పంచులు ఎంపీటీసీలు అడిగిన ప్రశ్నలకు ఖచ్చితమైన సమాధానాలు ఉండాలని లేకపోతే, ఉపేక్షించేది లేదని ఆయన అధికారులను హెచ్చరించారు. పి.గన్నవరం నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలకు మౌలిక వసతులు కల్పించి ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గ పరిధిలో పలు సంక్షేమ కార్యక్రమాలు అమలుపరిచామని,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో గ్రామీణ ప్రాంతాలలో కోట్లాది రూపాయలతో రహదారుల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ముఖ్యంగా జలజీవన్ మిషన్ లో భాగంగా రాబోయే మూడేళ్ళలో నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలకు సైతం తాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. వేసవికాలం దృష్యా తాగు, సాగనీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. ముక్కామల పి హెచ్ సి కి శాశ్వత వైద్యులను నియమించాలని పుల్లేటికుర్రు సర్పంచి జల్లి బాలరాజు కోరగా, వాకలగరువు,



తొండవరం గ్రామల్లో నెలకొన్న పరిస్థితులను చక్కదిద్దాలని ఎంపిటిసి సభ్యుడు వాకపల్లి దొరబాబు, సర్పంచి మద్దింశెట్టి దొరబాబులు ఎమ్మెల్యేను కోరారు. గత 30 ఏళ్లుగా సరియైన రహదారి సౌకర్యం లేక ఇబ్బందుల పడ్డ చిరతపూడి గ్రామానికి రూ.1 కోటితో సిసి రోడ్డు నిర్మించినందుకు వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, గ్రామ సర్పంచ్ కోట బేబీరాణి లు గ్రామం తరపున అభినందనలు తెలిపారు. గంగలకుర్రు అగ్రహారం సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు మాట్లాడుతూ కోనసీమలో సాగు చేస్తున్న కోకో రైతులు తాము తయారు చేస్తున్న కోకో గింజలను విక్రయించుకొనేందుకు ప్రైవేటు కంపెనీలపై ఆధార పడి తీవ్రంగా నష్టపోతున్నామని,ఆయా కంపెనీలు గుత్తాధిపత్యంతో కోకో గింజల ధరలను ఇష్టం వచ్చినట్లు తగ్గిస్తున్నారని, దీనివల్ల కోకో రైతులు నష్టపోతున్నారన్నారు.ఇందుకు పరిష్కారంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ధాన్యం,కొబ్బరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన మాదిరిగా కోకో గింజల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నాగేశ్వరరావు కోరారు.కోనసీమలో కొబ్బరి తరవాత అధిక మొత్తంలో సాగుచేస్తున్న కోకో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలో కోకో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకొనేలా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెల్తానని ఎమ్మెల్యే సత్యనారాయణ చెప్పారు. ఆర్.అండ్ బి,డి.ఈ.ఈ. జి. రాజేంద్ర మాట్లాడుతూ పి. గన్నవరం నియోజకవర్గ పరిధిలో 64 కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బి రోడ్లు ఉన్నాయన్నారు. అంబాజీపేట సెంటర్ నుండి పి. గన్నవరం మూడు రోడ్ల జంక్షన్ వరకు పది కోట్లతో రహదారిని ఆధునికరించామని, అయితే పోతవరం వద్ద నుండి 360 మీటర్ల మేర రహదారి కుంగిపోవడంతో దానిని లైమ్ స్టెబిలైజేషన్ ఆధునిక విధానంతో రహదారిని ఆధునికరిస్తున్నామని చెప్పారు.అయితే ఈ ప్రాంతంలో ఆర్ అండ్ బి రహదారికి ఆనుకొని ఉన్న మంచినీటి పైపులను తొలగించి నూతన పైపులను రహదారి మార్జిన్ లో వేస్తున్నామని,సుమారు వారం రోజుల పాటు మంచినీటికి ఇబ్బంది కలుగుతుందని నీటిని ట్యాంకర్ల ద్వారా ఆయా పంచాయతీల పరిధిలోని గ్రామాలకు సరఫరా చేసుకోవా లన్నారు.అయితే కొంతమంది సర్పంచ్ లు ,ఎం.పి. టి.సి.లు మాట్లాడుతూ తమ,తమ పరిధిలో జరుగుతున్న పనులకు సరైన సమాచారాన్ని సంబంధిత అధికారులు చెప్పటం లేదని ఆరోపించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రభుత్వ కార్యక్రమాలను స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. నియోజవర్గ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మండల సర్వసభ్య సమావేశంలో వెల్లడించారు.ఈ సమావేశంలో జెడ్పిటిసి సభ్యులలో బూడిద వరలక్ష్మి, ఇన్చార్జి తహసిల్దార్, ఈవోపీఆర్డి,వివిధ శాఖల మండల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

# కృష్ణమాదిగ చిత్రానికి పాలాభిషేకం



**అమలాపురం , మార్చి 24, ( ప్రభాతవార్త ) :**

బాబూ జగజ్జీవన్ రామ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసి యేసన్ ఆద్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాటనేత పద్మశ్రీ మంధా కృష్ణ మాదిగ చిత్ర పటాని కి పాలాభిషేకం నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు మడికి సత్యనారాయణ అధ్యక్షతన బుచ్చమ్మ అగ్రహారంలో అసోసియేసన్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో 30 సంవత్సరాలు కుటుంబానికి దూరమై,భార్యా బిడ్డల్ని విడిచి, అలుపెరుగని పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ ఫలాలను మాదిగ, మాదిగ ఉపకులాలకు అందించిన పోరాట యోధుడు,మాదిగ జాతి ముద్దుబిడ్డ,పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అనివక్తలు కొనియాడారు. అలాగే కృష్ణ మాదిగ చిత్ర పటానికి అసోసియేసన్ సభ్యులు పూల మాలలు వేసి,పాలాభిషేకం చేసి అభినందనలు తెలియజేసారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అసోసియేసన్ అధ్యక్షుడు మడికి శ్రీరాములు, సభ్యులు మాట్లాడు తూ సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ రాజీవ్ రంజన్ మిశ్రా వన్ మేన్ కమీషన్ ఇచ్చిన రిపోర్టును రాష్ట్ర కేబినెట్, అసెంబ్లీలలో ఆమోదించి ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను ముందుకు తీసుకెల్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అసోసియేసన్ సభ్యులు కొరుకూరి కృపావరం, ప్రముఖ కవి సీలి స్యాంసన్, లెక్చరర్ సిర్రా కాంత రాజు, మోకాటి సత్యనారాయణ, కనపాల వర్గీస్,చింద్రిపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు : ఎమ్మెల్యే బండారు సత్యానందరావు




**రావులపాలెం , మార్చి 24, ( ప్రభాతవార్త ) :**

ప్రజా రవాణా సంస్థ ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ రావులపాలెం బస్ డిపోకు నూతనంగా సమకూర్చిన రెండు అల్ట్రా డీలక్స్ బస్సులను సోమవారం ఎమ్మెల్యే సత్యానందరావు ప్రారంభించారు. రావులపాలెం ఆర్టీసీ బస్టాండ్ వద్ద డిపో మేనేజర్ జి.జి.వి.రమణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం ఈ బస్సులను సాలూరు, భద్రాచలం రూటుకు కేటాయించారని తెలిపారు. అలాగే త్వరలో రెండు వెన్నెల ఏసీ స్లీపర్ బస్సులు కూడా అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు, జక్కంపూడి వెంకటస్వామి, మైగపుల గురవయ్య నాయుడు, నందం సత్య నారాయణ, ధరణాల రామకృష్ణ, కోట వెంకటేశ్వరరావు, డిపో అసిస్టెంట్ మేనేజర్ అచ్యుతాంబ తదితరులు పాల్గొన్నారు.

# ‘ పాడా ‘ లో పీజీఆర్ఎస్ కు 90 అర్జీలు

**పితాపురం , మార్చి 24, ( ప్రభాతవార్త ) :**

పితాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడా) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన, పీజీఆర్ఎస్ గ్రీవెన్స్ కార్యక్రమం లో 90 అర్జీలు వచ్చినట్లు, ‘పాడా ‘ పీడీ ఎ. చైత్ర వర్షిణి తెలిపారు.ఇందులో రెవెన్యూ - 31, మున్సిపాలిటీ - 20, అగ్రికల్చర్- 05, పింఛన్లు - 11,ఇతరములు -23, మొత్తం కలిపి 90 వచ్చాయన్నారు.’ పాడా ‘ కార్యాలయంలో ప్రతీ సోమవారం



పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ప్రజల కోసం పల్లెబాట పట్టిన ఎమ్మెల్యే బలరామకృష్ణ

## అవినీతి రహిత పాలన అందించడమేమా లక్ష్యం : ఎమ్మెల్యే బత్తుల

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మార్చి 24, ( ప్రభాతవార్త ) :**

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అడుగులు వేస్తున్నారు.ఎన్నికలకు ముందు ఎలాగైతే నిత్యం ప్రజల్లో మమేకమవుతూ ప్రజల మధ్య తిరిగారో...ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కూడా.. నేను మీ మనిషిని, మీ వాడిని అని చాటి చెబుతూ..నిత్యం ప్రజల్లోనే తిరుగుతున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ...ఎక్కడికక్కడ వాటికి పరిష్కారాన్ని చూపిస్తూ..ఎమ్మెల్యే అంటే ఇలా ఉండాలి అన్న రీతిలో ముందడుగు వేస్తున్నారు. సోమవారం చేపట్టిన పల్లెబాట కార్యక్రమంతో మళ్లీ జనంతో మమేకమయ్యారు. సీతానగరం మండలం కూనవరం గ్రామంలో పల్లెబాట కార్యక్రమానికి అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ కూటమి నేతలతో కలిసి ప్రతి ఇంటిని టచ్ చేస్తూ.. వారి సమస్యలు తెలుసు కుంటూ.. పాదయాత్రగా సాగారు. గ్రామంలో ఉన్న డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.. గ్రామంలో జనవాణిని నిర్వహించి అక్కడికక్కడే అర్జీలను స్వీకరించి, ఆయా సమస్యల పరిష్కారానికి అధికారులతో చర్చించారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించదగిన సమస్యలను పరిష్కరించారు. కొన్ని సమస్యలను పరిష్కరించడానికి చర్యలు చేపట్టారు. పెద్ద సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనారోగ్యంతో బాధ పడుతున్న పలువురికి నేనున్నాను అంటూ భరోసా కల్పించి ఆర్థిక సహకారం అందించడం జరిగింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ.. మా ప్రతి అడుగు ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. తాను ఎమ్మెల్యేగా గత పాలకుల మాదిరిగా కాకుండా అవినీతికి తావులేని పాలనను అందిస్తున్నట్లు తెలిపారు. గడచినా పది నెలల్లో అభివృద్ధి అంటే ఇలా ఉండాలి.. అని చూపించే విధంగా అనేక అభివృద్ధి పనులను నియోజకవర్గానికి తీసుకురావడం జరిగిందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, తదితర అన్ని రంగాల్లోనూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొచ్చానన్నారు. ఐటిఐ కళాశాల, అలాగే



డిగ్రీ కళాశాలలు, రహదా రుల నిర్మాణం, ఇలా అనేక సౌకర్యాల కల్పనకు అడుగులు వేయడం జరిగిం దన్నారు.రైతాంగానికి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించడానికి ఎత్తిపోతల పథకాల ప్రక్షాళనకు చర్యలు చేపట్టామన్నారు. త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్న గ్రామాల్లో రక్షిత మంచినీటిని అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తమ హయాంలో ఈ ఐదేళ్లలో చేసే అభివృద్ధి.. 30 ఏళ్లు గుర్తుండిపోయేలా నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే టాప్ లో నిలబెడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య సత్రం మరింత అభివృద్ధికి కృషి

## - శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నిత్య అన్న సత్రం అధ్యక్షులుగా పేరూరు గాంధీ ఏకగ్రీవంగా ఎన్నిక



**అన్నవరం , మార్చి 24, ( ప్రభాతవార్త ) :**

ఆర్యవైశ్య సత్రం ద్వారా భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తూ సత్రం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నిత్య అన్నదాన సత్రం నూతన అధ్యక్షులు పేరూరు గాంధీ పేర్కొన్నారు. అన్నవరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నిత్య అన్న సత్రం సమాజం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సంస్థ గౌరవ అధ్యక్షులు చెక్క సూర్యనారాయణ మూర్తి (తాతబాబు) అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నికలను అంశాలు పరిశీలించి అనంతరం ఏకగ్రీవ తీర్మానం చేశారు సభ్యులందరూ ఆర్యవైశ్య సత్రం అభివృద్ధిలో నడవాలంటే మళ్లీ గాంధీనే ఎన్నుకుంటే మంచిదని అక్కడకు హాజరైన మెజార్టీ సభ్యులు అభిప్రాయపడ్డారు.. ఈ నేపథ్యంలో మళ్లీ అధ్యక్షులుగా గాంధీని కొనసాగించాలని నిర్ణయించారు. ఈ మేరకు 2025 నుండి 2027 వ సంవత్సరం వరకు తిరిగి పాత కమిటీ ప్రమోట్ చేయడం జరిగింది. అన్నవరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నిత్య అన్నసత్ర సమాజమునకు అధ్యక్షులుగా పేరూరు గాంధీ, కార్యదర్శిగా రాపాక రామ సత్యనారాయణ కోశాధికారిగా తల్లం సత్యారావును ఎన్నుకున్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి సమస్త ఉపాధ్యక్షులు సహకార దర్శిని కమిటీ మెంబర్లు హాజరయ్యారు. ఎన్నికైన అధ్యక్షులు పేరూరు గాంధీ తుని ప్రముఖ



వ్యాపారవేత్త చెక్క సూర్యనారాయణమూర్తి, గుడివాడ అమ్మ కన్స్ట్రక్షన్ అధినేత మాటూరి రంగనాథ్, తునికి చెందిన వ్యాపారవేత్తలు దాసరి బాబ్జి, పెనుగొండ కామరాజు, పాయక రావు పేట చెందిన వ్యాపారవేత్త పచ్చిపులుసు రాజబాబు ఇంకా పలువు రూ ఆర్యవైశ్య ప్రముఖులు పుష్పగుచ్ఛాలతో అభినందించారు. సత్రం అధ్యక్షుడు ఎన్నికైన గాంధీ ఆధ్వర్యంలో అన్నవరం ఆర్యవైశ్యసత్రం మరింత అభివృద్ధి బాటలో నడిపించి ఇక్కడకు వచ్చే యాత్రికులకు మెరుగైన సేవలు అందించవలసిందిగా పలువురు సూచించారు. అలాగే సత్రానికి కావలసిన సకల సౌకర్యాలు మెరుగుపరచాలని ఆర్యవైశ్య ప్రముఖులు అధ్యక్షులు గాంధీకి కార్యదర్శి రాపాక సత్యనారాయణకి విజ్ఞప్తి చేసారు.

# త్రాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు : ఎంపీపీ పర్వత రాజబాబు



**శంకవరం , మార్చి 24, ( ప్రభాతవార్త ) :**
రానున్న వేసవి దృష్ట్యా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని శంకవరం ఎంపీపీ పర్వత రాజబాబు పేర్కొన్నారు మండల కేంద్రమైన శంకవరంలో గల మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వేసవిదృశ్య బోర్లు రిపేర్ నిమిత్తం మండల పరిషత్ నుండి 5 లక్షల రూపాయల తో సామాన్లు కొనుగోలు చేసి మండల పరిషత్ కార్యాలయంలో అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు పంచాయతీ కార్యదర్శులు ముందస్తు ప్రణాళికతో ప్రజలకు సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు గిరిజన గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులను కోరారు ఎంపీడీవో శర్మ మాట్లాడుతూ అధికారులు స్థానిక ప్రజాప్రతితులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అంద జేయాలన్నారు గ్రామాల్లో నిర్వహిస్తున్న పి ఫోర్ సర్వే పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు వేసవి దృష్ట్యా పంచాయతీల్లో బోర్ రిపేర్ వర్కర్లను అందుబాటులో ఉంచుకోవాలని కోరారు అనంతరం మండల బడ్జెట్ను సభ్యులకు తెలియపరచగా ఏకగ్రీవంగా ఆమోదించారు ముందుగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల పురోగతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దారు తాతారావు వైస్ ఎంపీపీ ధారా వెంకట రమణ ఈగల చిన్నమ్మలు ఈ ఓ పి ఆర్ డి వాడ్రేవు చక్రవర్తి పంచాయతీ కార్యదర్శులు భవాని శంకర్ అప్పలరాజు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ బిల్లును రద్దు చేయాలి..మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన



**అంబాజీపేట , మార్చి 24, ( ప్రభాతవార్త ) :**
క్యాబినెట్లో ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ బిల్లును రద్దు చేయాలని మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. అంబాజీపేట బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద మండల మాల మహానాడు అధ్యక్షుడు నాగవరపు నాగరాజు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కేబినేట్ ఆమోదంపై నిరసన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను కేబినేట్ ఆమోదించడం టీడీపీ ప్రభుత్వానికి తగదన్నారు. అంతకుముందు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం భారీ రాలీగా తహసీల్దార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం వరకు వెళ్లి డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జల్లి బాలరాజు, ముత్తాబత్తుల ప్రశాంత్, నెల్లి వెంకటరమణ, కుసుమ శ్రీను, గోసంగి కుమారస్వామి, మైలా ఆనందరావు, చింతపల్లి వెంకటేశ్వరరావు, కోట బాలకృష్ణ, కుసుమ శ్రీను, వెన్నపు రాంబాబు, అంబటి శ్రీను, పులిదిండి పండు, మట్టా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనే లక్ష్యం : సర్పంచ్ కందుల చిట్టిబాబు



**గండేపల్లి , మార్చి 24, ( ప్రభాతవార్త ) :**
గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ కందుల చిట్టిబాబు అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ గ్రామ సభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిట్టిబాబు మాట్లాడుతూ పి4 సర్వేపై గ్రామసభ గ్రామంలో పేదరిక నిర్మూలన అరికట్టాలనే లక్ష్యంతో సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో మంచి నీరు, కరెంటు కనెక్షన్, గ్యాస్, బ్యాంక్ అకౌంట్, కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఉన్నాడా లేదా అనే అంశాలను పరిగణనలోకి తీసుకుని, నిజంగా లేని వారి జాబితా తయారుచేసి గ్రామ సభలో చదివి వినిపించి, నిజమైన పేదవారిని గుర్తించి ధనిక ప్రజానీకం సహాయంతో పేదరికం నుండి పైకి తీసుకురావడం జరుగుతుందన్నారు. వందరోజుల పని దినాలను తప్పనిసరిగా ఉపయోగించు కోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పనులపై ప్రజల సమక్షంలో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుల బాబ్జి, ఉండవల్లి వరప్రసాద్, గ్రామ కార్యదర్శి తరంగిణి ,స్పెషల్ అబ్జర్వేజర్ ఎంఈఓ 2 వెంకటరెడ్డి, డిఆర్పి పి బాబురావు, ఏపీవో గంగాభవాని, టెక్నికల్ అసిస్టెంట్ అబ్బులు,ఫీల్డ్ అసిస్టెంట్, నాయకులు, పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలని ఆక్వా రైతుల ఆందోళన



**అమలాపురం , మార్చి 24, ( ప్రభాతవార్త ) :**
ఆక్వా సాగులో చెరువులకు విద్యుత్ వినియోగం పట్ల ఇష్టానుసారంగా బిల్లులు వసూళ్లు,రొయ్య కొనుగోళ్లలో రేట్లపై కొరవడిన నియంత్రణ, సిండికేట్ల ఇష్టారాజ్యం,ముడి సరుకులు తగ్గినా ఇష్టానుసారంగా ఆక్వా ఫీడ్ అధికరేట్లకు అమ్మకాల ను నిరశిస్తూ ఆక్వా రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. తమ డిమాండ్ లపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్, అల్లవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబు రాజు,రాష్ట్ర ఆక్వా రైతు నేత చవటపల్లి నాగభూషణం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అక్రమ విద్యుత్ వసూళ్లను వెంటనే ఆపాలనిక,ఆక్వా రైతులకు నాణ్యమైన విద్యుత్ను అందించాలని వారు స్పష్టం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో సోమవారం ఆక్వా రైతులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆక్వా ఎక్స్పోర్టర్స్ నియంతృత్వ ధోరణి నశించాలని ,రొయ్యలకు మద్దతు ధర కల్పిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రొయ్యల మేత తయారీకి వాడే ముడు సరుకుల రేట్లు తగ్గినప్పటికీ రొయ్యల మేతల ధరలు తగ్గించలేదని వాపోయారు. తక్కువ లోడు విద్యుత్తు వల్ల ఆక్వా రంగం నష్టాలకు విద్యుత్ శాఖ కారణం గా నిలుస్తుందన్నారు. తక్షణమే నాణ్యమైన విద్యుత్ను అందించాలని డిమాండ్ చేశారు. ముందుగా అమలాపురం పట్టణం క్షత్రియ కళ్యాణ మండపం లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆక్వా రైతులు సోమవారం సమావేశమైన అనంతరం జిల్లా కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. తమడిమాండ్ లపై పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆక్వా రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ కు వినతిపత్రం అందించారు. డిమాండ్ లపై కలెక్టర్ సానుకూలం గా స్పందించి తగిన చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు.

# కరప ఏఎంసీ చైర్మన్‌గా ముద్రగడ రమేష్ నియామకం



**కాకినాడ రూరల్ , మార్చి 24, ( ప్రభాతవార్త )**
కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధి కరప మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా కరప గ్రామానికి చెందిన జనసేన పార్టీ యువ నాయకులు ముద్రగడ రమేష్ నియమితులయ్యారు. సోమవారం గుడారిగుంటలోని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ నివాసం వద్ద కరప మండల నాయకుల సమక్షంలో ఏఎంసీ చైర్మన్ పదవికి ముద్రగడ రమేష్, నున్న గణేష్ నాయుడు పోటీ పడగా ఎమ్మెల్యే నానాజీ డ్రా తీసి చైర్మన్ ను నిర్ణయించారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేయడం. సభ్యత్వాలు నమోదులో తనదైన ప్రతిభను కనబరచడం. నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు చేదోడువాదోడుగా ఉంటూ అందరినీ కలుపుకొని పోయే మనస్తత్వం కలిగిన ముద్రగడ రమేష్ కే చైర్మన్ పదవి దక్కిందని పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కాగా మార్కెట్ కమిటీ ఏర్పడినప్పటి నుంచి మండలంలోని వివిధ గ్రామాల వారే చైర్మన్లుగా పనిచేశారు. తొలిసారిగా మండల కేంద్రం కరప కు చెందిన ముద్రగడ రమేష్ నియామకం పట్ల పార్టీ నాయకులు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తిస్తే చికిత్స సులభం

## హెూమీబాబా క్యాన్సర్ రీసెర్చ్ సెంటర్ ప్రొఫెసర్ డా.డోలోరోజా

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మార్చి 24, ( ప్రభాతవార్త ) :**
ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు నేషనల్ క్యాన్సర్ రిజిస్టర్ ప్రోగ్రాం వారి ద్వారా జాతీయ యావరేజ్ ప్రతి 10,000 మంది జనాభాలో 30 కేసులు ఉండడం సాధారణమని, క్యాన్సర్ అనేది సంక్రమిత వ్యాధి కాదని ఒకరి నుంచి మరొకరికి రాని వ్యాధి, నోటిలో తెల్లని మరియు ఎర్రని మచ్చలు ఉండడం ఆహారాన్ని మింగలేక పోవడం బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే స్క్రీనింగ్ పరీక్షకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలనీ హెూమీబాబా క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ సెంటర్ ప్రివెంటివ్ ఆంకాలజీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్.ప్రొఫెసర్ డాక్టర్ డోలోరోజా పేర్కొన్నారు. అనపర్తి నియోజక వర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో క్యాన్సర్ కేసుల పెరుగుదలపై లేవనెత్తిన సమస్యకు స్పందిస్తూ జిల్లా ఆధికార యంత్రాంగం మరియు వైద్య ఆరోగ్య శాఖ సంయుక్తంగా తక్షణ చర్యలు తీసుకున్నాయి. అందులో భాగంగానే స్పెషల్ చీఫ్ సెక్రటరీ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కృష్ణ బాబు వారి ఆదేశాల మేరకు హెూమీబాబా క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ సెంటర్ నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డోలో రోజా వారిని బలబద్రపురం క్యాన్సర్ కేసులు పై సరైన విషయ సేకరణ కొరకు , ప్రజల్లో అవగాహన చైతన్యం కలిగించే కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అందులో భాగంగానే సోమవారం ప్రివెంటివ్ ఆంకాలజీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్.ప్రొఫెసర్ డా.డోలోరోజా క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి వచ్చిన అనుమానిత వ్యాధిగ్రస్తులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసి క్యాన్సర్ ముందస్తుగా గుర్తిస్తే చికిత్స సులభమని తెలియజేశారు. ప్రాథమిక దశలో క్యాన్సర్ ను గుర్తించడానికి ఈ క్రింది లక్షణాలను సరి చూసుకోవాలని తెలియజేశారు.



**సాధారణ క్యాన్సర్ లక్షణాలు..నోటి క్యాన్సర్ లక్షణాలు:-**
నోటిలో తెల్ల మచ్చలు ఎర్ర మచ్చలు ఉండుట, నోటిలో గడ్డలు కట్టుట, 15 రోజుల నుండి 20 రోజులు దాటిన మానని పుండ్లు, గొంతు బొంగురు పోవడం, ఆహారం మింగుట సాధ్యపడకపోవడం, నోటిలో నొప్పి మరియు మంటరావడం.

**రొమ్ము క్యాన్సర్ లక్షణాలు :-**
రొమ్ము మరియు చంకలలో గడ్డలు కాయడం, రెండు రొమ్ములు సమానంగా లేకపోవడం, చనుమొన నుండి నీరు,పాలు, రక్తము , చీము వంటి నల్లటి ద్రవం కారటం, చనుమొన ఉపసంహరణ కావటం, రొమ్ములు రంగు మారడం (ఆరెంజ్ రంగులో కనబడుట )

**గర్భాసాయ ముఖద్వారా క్యాన్సర్ లక్షణాలు :**
నెలసరిలో అధిక రక్తం రావడం, నెలలో రెండు అంతకుమించి నెలసరి రావడం, లైంగిక చర్యలు పాల్గొన్న తర్వాత నొప్పి మరియు రక్తం రావడం ,మేనుపాసు దశలో రక్త స్రావం అవడం, దుర్వాసన తో కూడిన తెల్లబట్ట అవడం ,పొత్తి కడుపులో నొప్పి , బరువు తగ్గడం మరియు నీరసం రావడం వంటి లక్షణాలు ఉన్నవారు తప్పనిసరిగా క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకుని తద్వారా చికిత్స చేయించడం ద్వారా పూర్తిగా వ్యాధులు అదుపులో ఉంచొచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ దుర్గాదేవి, డిస్టిక్ సరవిలన్స్ ఆఫీసర్ డాక్టర్ రాజీవ్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరి ప్రసాద్, డాక్టర్ రాం భాస్కర్ మరియు ఇతర స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మరిడమ్మ వారి హుండిల లెక్కింపు



**పెద్దాపురం , మార్చి 24, ( ప్రభాతవార్త ) :**
పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి ఆలయంలో సోమవారం దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఫణీంద్ర కుమార్, సహాయ కమిషనర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు చేపట్టారు. 97 రోజులకు గాను అమ్మవారికి వివిధ సేవల రూపంలో రూ.4,61,845, అన్నదాన హుండి ద్వారా రూ.43,069 ఆదాయం లభించినట్లు ఆలయ పరిపాలన అధికారిని సహాయ కమిషనర్ కే విజయలక్ష్మి తెలిపారు. హుండీల ఆదాయంతో భక్తుల విరాళాలు తో ఆలయాభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అర్చకులు విజయ్, నాని, వేద పండితులు భక్తులు పాల్గొన్నారు.


## గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన మెప్మా



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మార్చి 24, ( ప్రభాతవార్త ) :**
ఆంధ్రప్రదేశ్ లో ఉన్న మెప్మా మహిళా స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులువావ్ జెని ఆన్ లైన్ యాప్ ద్వారా లక్ష్యానికి మించి ఉత్పత్తులు విక్రయించినందుకు మెప్మా సంస్థ గిన్నిస్ రికార్డులో స్థానం సంపాదించింది.


ఈ నేపథ్యంలో సోమవారం కాకినాడ జిల్లా మెప్మా పీడీ బి.ప్రియంవద కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఒక్కరోజులో లక్షకు పైగా ఉత్పత్తుల విక్రయించి గిన్నిస్ ఓల్డ్ రికార్డు సాధించిన మెప్మా పీడీని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అభినందించారు.

## ఏ మల్లవరంలో పి.4 సర్వే గ్రామ సభ



**రౌతులపూడి , మార్చి 24, ( ప్రభాతవార్త )**
మండలంలోని ఏ మల్లవరం గ్రామ సచివాలయం నందు సోమవారంపి4 సర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో స్థానిక యువ నాయకుడు గవిరెడ్డి గురునాథ్ మాట్లాడుతూ ఈ సర్వే ద్వారా గ్రామంలోని నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడానికి, ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. పేదరిక నిర్మూలన అరికట్టాలనే లక్ష్యంతో సర్వే నిర్వహించారన్నారు.

## రాజమహేంద్రవరంలో తల్లి,కూతురు హత్య



**రాజమహేంద్రవరం , మార్చి 24, ( ప్రభాతవార్త ) :**
మూడేళ్ల కిందట భర్త మృతిచెందాడు. ఒక్కగానొక్క కుమార్తెతో జీవనం ఎలారా భగవంతుడా అని తల్లి బాధపడుతున్న తరుణంలో ఆ బాలిక చిన్న వయసులోనే కుటుంబ బాధ్యత నెత్తిన వేసుకుంది. పలు కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా వ్యవహరించి కుటుంబానికి ఆర్థిక అండగా నిలిచింది. అనుకోకుండా ఓ లైట్ బాయ్‌తో బాలిక ప్రేమలో పడింది. అదే తన ప్రాణాల మీదకు తెస్తుందని ఊహించలేకపోయింది. ప్రియుడి చేతిలో బాలిక, ఆమె తల్లి ఇద్దరూ హత్యకు గురయ్యారు. రాజమహేంద్రవరం శివారులో ఆదివారం ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. బొమ్మూరు సీఐ కాశీ విశ్వనాథం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఏలూరు ఏఎస్ఆర్ స్టేడియం కూడలి వెనక మసీదు వీధికి చెందిన అబ్దుల్ మజీద్‌కు ఇద్దరు భార్యలు. మజీద్, రెండో భార్య ఎండీ సాల్మ(38) దంపతులకు సామ్య అలియాస్ సన(16) కుమార్తెకలదు. మజీద్ మొదటి భార్యకు ముగ్గురు కుమారులున్నారు. వారు రాజమహేంద్రవరంలో స్థిరపడ్డారు. మూడేళ్ల కిందట మజీద్ అనారోగ్యంతో మృతి చెందారు. నాటి నుంచి సన పలు ఈవెంట్స్‌లో వ్యాఖ్యాతగా చేస్తూ తల్లితో జీవిస్తోంది.

**పరిచయం ప్రేమగా మారిందిలా..**
శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలం కొత్తవీధికి చెందిన పిల్లా శివకుమార్ ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటూ సినిమాల్లో లైట్ బాయ్‌గా చేస్తుంటాడు. ఆరు నెలల కిందట సామర్లకోట వద్ద జరిగిన ఓ ఈవెంట్‌లో సనకు పరిచయమయ్యాడు. అది ప్రేమగా మారింది. సాల్మ కుటుంబం కొద్ది నెలల క్రితం రాజమహేంద్రవరం వచ్చేశారు. హుకుంపేట పంచాయతీ పరిధిలోని డీబ్లాక్‌లో ఓ అద్దె ఇంట్లో ఉంటున్నారు. మొదటి భార్య కుమారుల్లోని మూడోవాడు ఎండీ ఉమర్ చిన్నమ్మ ఇంట్లోనే ఎక్కువగా ఉండేవాడు. సన తనతో కాకుండా మరో వ్యక్తితో ఫోనులో మాట్లాడుతోందనే కారణంతో శివ ఆమెతో ఘర్షణ పడుతున్నాడు. నాలుగు రోజుల కిందట సన ఇంటికి వచ్చి ఇక్కడే ఉన్నాడు. శనివారం రాత్రి శివకు, సనకు వివాదం జరుగుతుండగా ఉమర్ సర్దిచెప్పి వెళ్లిపోయాడు. తిరిగి ఆదివారం మధ్యాహ్నం వచ్చేసరికి సన, ఆమె తల్లి రక్తపు మడుగులో మృతిచెంది ఉన్నారు. ప్రియుడే ఈ హత్యలు చేసినట్లుగా పోలీసులు గుర్తించి, కేసు నమోదు చేశారు. నిందితుడిని కొవ్వూరు రోడ్డు-రైలు వంతెన సమీప ముళ్లపొదల్లో గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం : ఎమ్మెల్యే సత్యప్రభ



**శంఖవరం , మార్చి 24, ( ప్రభాతవార్త ) :**
రాష్ట్రంలో అనారోగ్యానికి గురై చికిత్స పొందుచున్న, పొందిన బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి వెంకట సుభాష్, రాష్ట్ర టిఎన్టీయుసి ఉపాధ్యక్షుడు వెన్నా శివ అన్నారు. నియోజకవర్గంలోని 28 మంది బాధితులకు 30 లక్షల రూపాయులు చెక్కులను సోమవారం పంపిణీ చేసారు. శంఖవరం మండలంలోని మండపం, కొంతంగి గ్రామాలకు చెందిన నెల్లిపూడి సాయి, ములగలపల్లి లోవలక్ష్మి, కత్తిపూడి గ్రామానికి చెందిన పడాల సాయి, నెల్లిపూడి గ్రామానికి చెందిన బాధితులకు ఎమ్మెల్యే సత్యప్రభ చెక్కులను అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ బాధితులు, అభాగ్యులను ఆదుకోవడం లోనూ, వారి వెన్నంటి ఉండి భరోసా కల్పించడంలోనూ కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ప్రజల్లో ఆనందం వెల్లివిరిసేలా ప్రజా పాలన సాగుతుందన్నారు. గత వైసిపి పాలన రాష్ట్రాన్ని అప్పులతో అధోగతి పాలు చేస్తే, కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడిపించేందుకు, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు సర్వ శక్తులు ఒడ్డుతుందని ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు వెన్నా శివ నియోజకవర్గ యువత అధ్యక్షులు కీర్తి సుభాష్ టిడిపి మండల అధ్యక్షుడు బద్ది రామారావు, టిడిపి సీనియర్ నేత పోలం చిన్న, బద్ది రమణ, రామకృష్ణ, సాధనాల లక్ష్మీబాబు, గాబు కృష్ణ, కేళంగి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి తోట నరసింహంకు రుణపడి ఉంటా : రాష్ట్ర వైసీపీ పబ్లిసిటీ వింగ్ సెక్రటరీ జగాలు



**గండేపల్లి , మార్చి 24, ( ప్రభాతవార్త ) :**
రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కమిటీ లో జగ్గంపేట నియోజకవర్గం నుంచి రామకుర్తి జగాలు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నియోజవర్గ పార్టీ పార్టీ కార్యాలయంలో నియోజవర్గం ఇంచార్జ్ తోట నరసింహం ను కలిసి సన్మానించారు. నరసింహం మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు కృషి చేసినవారికి పార్టీ అధినేత జగన్ ఎప్పుడూ గుర్తింపు ఇస్తారన్నారు. జగాలు మాట్లాడుతూ అనుబంధ విభాగాలలో తన పేరు చేర్చడం ఎంతో సంతోషగా ఉందని నరసింహం కు ఎంతో రుణపడి ఉంటానన్నారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి తన కృతజ్ఞతలు తెలుపుతూ అహర్నిశలు పార్టీ పటిష్టతకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల రాజా, టౌన్ అధ్యక్షులు కాపవరపు ప్రసాద్, పెద్దాడ రాజబాబు,భూమాడ గణపతి . సప్ప రఘునాథ్. నీలపల్లి అప్పారావు .భాను. తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

